# దీర్ఘకాలిక మదుపర్లకు అనుకూలం

అమెరికా ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందనే సంకేతాలతో ఈ ఏడాది మొదటి నెలలో బంగారం ధర పతనమైంది. డాలర్ బలంగా మారడం కూడా ఇందుకు దోహదపడింది. చైనాలో వడ్డీరేట్లు పెరగడం సైతం కమొడిటీ మార్కెట్లో డిమాండ్ సన్నగిల్లడానికి తావిచ్చింది. ప్రస్తుత స్థాయిలో బంగారం దీర్ఘకాలిక పెట్టుబడికి అనుకూలంగా మారింది. బంగారం, వెండి ఫ్యూచర్స్ మార్కెట్ తీరుతెన్నులు ఈ విధంగా ఉన్నాయి:

**బంగారం:** ఎంసీఎక్స్ (కమొడిటీ ఫ్యూచర్స్ మార్కెట్)లో ఫిబ్రవరి నెల ఫ్యూచర్స్ ధర గత నెలలో 6.78 శాతం పతనమైంది. కనిష్ఠంగా రూ.19515 ధరను నమోదు చేసింది. అదే సమయంలో ఏప్రిల్ నెల ఫ్యూచర్స్ కాంట్రాక్టు జనవరిలో రూ.21,032 అధిక ధరను నమోదు చేసి, తర్వాత రూ.19,766కు పతనమైంది. తదుపరి రూ.20,141 వద్ద స్థిరపడింది. మళ్లీ పెరగడానికి ముందు స్వల్పంగా దిద్దుబాటుకు అవకాశం కనిపిస్తోంది. బంగారం ఏప్రిల్ నెల ఫ్యూచర్స్ కాంట్రాక్టుకు రూ.19,594, రూ.19,407, రూ.18,328 వద్ద బలమైన మద్దతు ఉంది.



## బంగారం
## వెండి
### ఫిబ్రవరి అంచనాలు

రూ.20,508 కంటే పైనే స్థిరపడిన పక్షంలో పెరుగుదలకే అస్కారం కనిపిస్తోంది. దీనికి నిరోధం రూ.20,860 దగ్గర ఎదురుకావచ్చు. దీన్ని మించితే రూ.21,579, రూ.22,126 వరకూ పెరగవచ్చు. బంగారంలో దీర్ఘకాలిక పెట్టుబడికి ఈనెల మంచి అవకాశాన్ని ఇవ్వవచ్చు. కోమెక్స్ గోల్డ్ 1287 డాలర్లు, 1480 డాలర్ల మధ్య ట్రేడ్ కావచ్చు. దీనికి మద్దతు 1322, 1287, 1168 డాలర్ల వద్ద కనిపిస్తోంది. ఫిబ్రవరి నెల కాంట్రాక్టుకు నిరోధం 1382, 1407, 1477 వద్ద కనిపిస్తోంది.

**వెండి:** వెండి మార్చి నెల ఫ్యూచర్స్ ధర 12.1 శాతం క్షీణించి 32 రోజుల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. జనవరిలో రూ.46,774 గరిష్ఠ ధరను నమోదు చేసిన తర్వాత రూ.41,280 స్థాయికి పతనమై రూ.43,735 వద్ద స్థిరపడింది. మే నెల ఫ్యూచర్స్ జనవరి నెలలో రూ.46,490 వద్ద మొదలై, రూ.46,837 గరిష్ఠ స్థాయికి చేరుకొని రూ.41,600కు పడిపోయింది. తదుపరి రూ.43,829 వద్ద స్థిరపడింది. తిరిగి పెరగడానికి ముందు స్వల్పంగా దిద్దుబాటు తప్పదు. మే నెల ఫ్యూచర్స్‌కు రూ.41,357 వద్ద, తర్వాత రూ.38,779 వద్ద మద్దతు ఉంది. రూ.46,757, రూ.49,579, రూ.52,157 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. మే నెల ఫ్యూచర్స్ దీర్ఘకాలిక మదుపుదార్లకు ఈ నెలలో ఆకర్షణీయమైన స్థాయిలో లభించవచ్చు. కోమెక్స్ వెండి 24-35 డాలర్ల మధ్య ట్రేడ్ అవుతుందని అంచనా. నిరోధం 31.94, 32.95, 34.92 డాలర్ల వద్ద కనిపిస్తోంది.

*– ఆర్ఎల్‌పీ కమొడిటీ అండ్ డెరివేటివ్స్*